

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 1 మే 2025

పేజీలు 11




## భూ పరిహారం కోసం రైతుల ఆందోళన

**సాగరమాల జాతీయ రహదారి పనులను అడ్డుకున్న రైతులు**

**సాగరమాల రహదారిపై టెంట్ వేసుకుని బైఠాయింపు**

**మే 10వ తేదీలోపు రైతులందరికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.... తహసీల్దార్ రాజేంద్ర**

**ఆందోళన విరమించాలని రైతులకు తహసీల్దార్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని కాపులూరు గ్రామ సమీపంలోని సాగరమాల జాతీయ రహదారి పనులను బుధవారం ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు. సాగరమాల రహదారిపై టెంట్ వేసుకుని బైఠాయించి, ఆందోళనకు దిగారు. కాపులూరు గ్రామానికి చెందిన 26మంది రైతులకు సుమారు కోటిరూపాయలకు పైగా భూములకు సంబంధించి పరిహారం అందించాల్సి ఉండగా అధికారులు జాప్యం చేస్తుండడంపై ఆందోళనకు దిగినట్లు బాధితులు వాపోయారు. రెండేళ్ల కిందట సాగరమాల జాతీయ రహదారికి సంబంధించి రైతుల వద్ద నుంచి భూములు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అయితే గ్రామంలో సర్వే నంబర్ 102, 111లో పదిఎకరాలకు పైగా 26 మంది రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకున్నారు. వీరికి సుమారు కోటి రూపాయలకు పైగా

మిగతా 2లో

### ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత

## పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,230 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సూమారు 111.84 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే నెల, 2025 ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీఓలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు టెలికాన్ఫరెన్స్, వర్చువల్ విధానంలో మంగళవారం సూచిస్తూ మే 1 వ తారీఖున గురువారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని బుధవారం సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకొని, మే 1వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటలనుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుటకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.30 గంలకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు.



మే 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛను దారు ఇంటి నుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిది దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరకపోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా చిరునవ్వుతో పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారుల చరవాణికి సందేశం పంపబడుతుంది. వీరికి 02.05.2025 తేదీ మధ్యాహ్నం 2 నుండి 5గంటల వరకు గ్రామ / వార్డు సచివాలయంలో సంబంధిత అధికారులు వీరికి పింఛను మొత్తాన్ని తప్పని సరిగా పంపిణి చేయవలెను. జిల్లాలో 2,61,230 మంది ఫించన్‌దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని, గురువారం అదే రోజు 100శాతం ఫించన్ల

మిగతా 2లో

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో మే 4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు సంబందిత అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫిరెన్స్ హాలులో నీట్ యూజీ- 2025 పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ హేమంత్ పాండ్య, జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారిలతో కలసి సమావేశం నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం పది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో గూడూరు నందు ఒక పరీక్ష కేంద్రం, తిరుపతి జిల్లా కేంద్రంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 4489 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్‌చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరగు అభ్యర్దులు సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిలేవని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే




మిగతా 8లో


**ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, చిత్తూరు.**

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

(Fully computerised CBS Bank)

RBI Licence No. RPCD (H) Coop/18/05.08.03/2011-12 Dt. 28/11/2012

ప్రతిరోజు బంగారు నగలపై ఋణ సదుపాయం కలదు

మరియు

సహకార బ్యాంకులో పొదుపు చేయండి - అధిక వడ్డీ పొందండి

**డిపాజిట్ల పై వడ్డీ రేటు**

| కాల పరిమితి | వడ్డీ రేటు |
|---|---|
| సేవింగ్స్ ఖాతాలకు | 4.00% |
| 7 రోజుల నుండి 14 రోజుల వరకు (లక్షకు పైబడి) | 4.75% |
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 5.00% |
| 46 రోజుల నుండి 90 రోజుల వరకు | 5.25% |
| 91 రోజుల నుండి 179 రోజుల వరకు | 5.75% |
| 180 రోజుల నుండి 1 సంవత్సరం లోపు | 6.50% |
| 1 సం॥ నుండి 2 సం॥ల లోపు | 7.80% |
| 2 సం॥ల నుండి 5 సం॥ల లోపు | 6.50% |
| 5 సం॥లకు పైబడిన | 6.25% |

- ప్రతి డిపాజిట్ ఖాతాకు డిపాజిట్ ఇన్సూరెన్స్ గ్యారెంటీ మరియు నామినేషన్ సౌకర్యం కలదు.
- 60 సం॥లు పైబడిన వారులకు సీనియర్ సిటిజన్స్ పథకం క్రింద 1 సం॥ ఆపై పొదుపు చేసే డిపాజిట్లపై 0.50% అధిక వడ్డీ లభించును.
- స్వల్ప అద్దెతో సేఫ్ డిపాజిట్ లాకరు సౌకర్యం మా బ్రాంచిల నందు కలదు.
- రైతు సంక్షేమమే ధ్యేయంగా మన బ్యాంకు నందు వ్యవసాయ అవసరాల నిమిత్తం పంట ఋణాలు, పాడి రైతుకు, పౌల్ట్రీ రైతుకు, పట్టుపురుగుల రైతుకు దీర్ఘకాలిక ఋణాలు, వ్యాపార అవసరాలకు క్యాష్ క్రెడిట్ సదుపాయం, జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో గృహఋణాలు, ఇతర ఆస్తుల తనఖాపై ఋణాలు, బంగారం పై ఋణాలు, వాహన ఋణం, స్వయం సహాయక సంఘాలకు మరియు వివిధ అవసరాలకు ఋణ సదుపాయం అందిస్తోంది.
- సాంకేతికంగా అభివృద్ధి దిశలో ఖాతాదారులకు అన్ని బ్రాంచీల నందు RTGS, NEFT, IMPS, UPI (Googlepay, Phonepe, etc.,) వంటి వేగవంతమైన ఫండ్ ట్రాన్స్‌ఫర్ సౌకర్యము, ATM ద్వారా తక్షణం నగదు పొందే సౌకర్యం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, DBT, APB, AEPS ల ద్వారా ఆధునిక సాంకేతిక అవసరాలు తీర్చేదిగా బ్యాంకు తోడ్పాటునందిస్తోంది.

పూర్తి వివరములకు ... సంబంధిత బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించండి.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు

**కోట, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలున్నాయని డీఎంఎంటీ శ్రీనివాసులు అన్నారు. కోట మండలంలోని గూడలి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అవగాహన కల్పించి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగు వలన రైతులకి, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాలు క్షుణ్ణంగా వివరించారు. రైతులు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని, అలాకాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వలన భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు కూడా బాగా పెరుగుతాయని తెలిపారు. వివిధ రకాల విత్తనాలను వేయడం ద్వారా ఎకరాకు వచ్చే పంట దిగుబడిపై రైతులకు స్పష్టమైన అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి, వెలుగు సీసీ శ్రీకాంత్, ఎఫ్పీఓ సీసీ శంకర్, మండల ఇన్చార్జి పద్మ, ఐసీఆర్పీ భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ, రైతులు పాల్గొన్నారు.



## ఫించన్ పంపిణీ పై ముందస్తు సూచనలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మే ఒకటవ తేది నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా సకాలంలో పంపిణీ చెయ్యాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలో ఉండేటువంటి ప్రతి సచివాలయ సిబ్బంది ముందస్తు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లని తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఒకటవ తేదీ ఉదయం 7 గంటల నుండి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారి ఇంటి వద్దనే పంపిణీ కార్యక్రమాన్ని చేయాలని సిబ్బందికి ముందస్తు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది, గ్రామ సచివాలయంలో ఉండేటువంటి ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఈ పింఛన్ల కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి మధ్యాహ్నం మూడు గంటల లోపు 99% పూర్తి చేయాలని జిల్లా పరిధిలో వాకాడు మండలాన్ని ప్రథమంగా నిలపాలని సచివాలయ సిబ్బందికి తెలియజేయడం జరిగినది.



## అమరావతి జోలికి వచ్చినందుకే అధః పాతాళానికి వైసీపీ

### మళ్లీ వైభవంగా అమరావతి పనుల ప్రారంభం... చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల హర్షం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అమరావతి రైతుల త్యాగాలని అవమానపరచి ,అమరావతిని తాకినందుకే జగన్మోహన్ రెడ్డి, వైసీపీ అధపాతాళానికి పడిపోయిందని చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అన్నారు. అమరావతి రైతుల యొక్క బలిదానం వలన ఈరోజు అమరావతి నిర్మాణ కార్యక్రమాలు పునః ప్రారంభమవుతుందని, అందుకు చంద్రబాబునాయుడుకి, దేశ ప్రధాని మోడీకి, చిత్తూరు జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు, కృతజ్ఞతలు, తెలియజేశారు. వైసీపీ నాయకులు అమరావతి పైన తమ వైఖరిని మార్చుకొని మూడు రాజధానుల నినాదాన్ని పక్కన పెట్టి అమరావతికి మద్దతు పలకాలని, లేకుంటే వైసిపి జగన్మోహన్ రెడ్డి కాలగర్భంలో కలిసిపోతారన్నారు. రైతుల త్యాగాలని హేళన చేశారని, అందుకే ఈరోజు అవహేళన పద్దారన్నారు. 49 వేల కోట్ల రూపాయలతో అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతుండటం ప్రపంచ దేశాలు నివ్వెరపోయే విధంగా నిర్మాణ కార్యక్రమాలు జరుగుతుందన్నారు. మే రెండో తేదీన ప్రధాని చేతులతో శంకుస్థాపన కార్యక్రమాలు, పునర్నిర్మాణ కార్యక్రమాల ప్రారంభమవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని కోరుకున్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షుడు మేషాక్ పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డిని కలసిన వైఎస్ఆర్సీపీ నాయకులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని రొంపిచెర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. బుధవారం ఆయన మదనపల్లి నుంచి తిరుపతికి వెళుతుండగా మార్గం మధ్యలో రొంపిచెర్లకు సమీపంలో కలిశారు. ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ నాయకులను, కార్యకర్తలను పేరు పేరునా పలకరించారు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అందుబాటులో ఉండి, ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సలీం బాషా, కోటా వెంకటరమణ, మహబూబ్ బాషా, అల్లాబక్షు, కరీముల్లా, కమలాకర్ రెడ్డి, నాగిరెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, హరినాథ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మంజూర్, గురు, ఇజాజ్‌బాషా పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మే నెల 1 వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గం.ల లోగా చేరుకుని తప్పకుండా నేడు ఉదయం 7.00 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పెన్షన్ పంపిణీ చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని, ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయాలన్నారు. ఎవరైనా దీనిని అతిక్రమిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్‌దారులకు అందరికీ వ్యక్తిగతంగా తెలియ చేయాలన్నారు. వితంతు పింఛన్లకు సంబంధించిన జాబితాలో అర్హులైన ఎవరైనా తమ పేరు రానిచో సంబందిత మండల/ మునిసిపల్ కార్యాలయాల్లో తగిన ధ్రువపత్రాలు సమర్పించవలెను. వీటిని ధ్రువీకరించి ఎంపిడిఓ / మునిసిపల్ కమిషనర్ లేఖ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపిన యెడల సెర్ప్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## భూ పరిహారం కోసం రైతుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

పరిహారం చెల్లించాల్సి ఉందని రైతులు తెలిపారు. నగదు పరిహారం అందించకుండా రెవెన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాపులూరు గ్రామ సమీపంలో సాగరమాల రహదారి వద్ద టిప్పర్ల రాకపోకలు అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న తహశీల్దార్ రాజేంద్ర కాపులూరు గ్రామ సాగరమాల రహదారి వద్ద ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి ధృవీకరణ పత్రాలను అధికారులకు అందజేసి ఉన్నామన్నారు. ప్రభుత్వం కోట రూపాయలకు పైగా అవార్డు ప్రకటించిందని వెల్లడించారు. మే 10వ తేదీలోపు రైతులందరికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నామని ఆందోళన విరమించాలని రైతులకు తహశీల్దార్ సూచించారు. దీంతో రైతులు కూడా 10వ తేదీలోపు తమకు భూపరిహారం అందకపోతే కాపులూరు గ్రామంలోని రైతులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులతో కలిసి పెద్ద ఎత్తున సాగరమాల రహదారి పనులు అడ్డుకుని ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు అల్టిమేటం జారీ చేశారు.

## రైలు కింద పడి యువకుడు మృతి

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారిసత్రం మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలో ఉన్న రైలు క్రిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు కట్టువపల్లి గ్రామానికి చెందిన అందలమాల సుబ్బయ్యకు ఒక్కగా నొక కుమారుడైన అందలమాల చెంగయ్య(17)ఉరఫ్ గిరిబాబు ఇటీవల ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందాడు. బుధవారం ఉదయం ఆ గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో కూడా ఉదయం ఏడు గంటల వరకు ఉన్న యువకుడు బుధవారం ఉదయం 9:30 పైన రైలు పట్టాలపై బలవన్మరణానికి మరణానికి పాల్పడి వికట జీవిగా కనిపించాడు. ఈ సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట జి ఆర్ పి పోలీసులు మృతదేహం కట్టువపల్లి గ్రామస్తునిగా గుర్తించి, కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట సిహెచ్‌సి తరలించారు. విద్యార్థి చని పోవడానికి కారణాలు తెలియరాలేదు. ఆ గ్రామంలో మంచి యువ కునిగా పేరు తెచ్చుకున్న గిరిబాబు మృతి చెందడంపై సంతాపం ప్రకటించారు. కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీరు పెట్టారు. గతంలో కూడా గిరిబాబు మృతి చెందిన ప్రాంతంలోనే మరో యువకుడు కూడా చనిపోయి ఉన్న సంఘటన జరిగింది.



## సీహెచ్ఓ లతీఫ్ ఖాన్ సేవలు అజరామరం

### పదవీ విరమణ సభలో వక్తలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గత ఆరేళ్లనుండి సిహెచ్ఓగా విధులు నిర్వహిస్తూ అనన్యమైన సేవలు అందించిన లతీఫ్ ఖాన్ పలువురు వక్తలు అభినందించారు. శాంతిపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2019 జూలైలో విధులలో చేరిన లతీఫ్ ఖాన్ తన 36 సంవత్సరాల ఇది నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించారని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. అజాతశత్రువుగా నెమ్మ దస్తుడిగా అందరితో కలివిడిగా ఉంటూ తన పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మరోవైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సౌమ్యుడైన సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ పనిపట్ల అంకితభావంతో పనిచేసేవారని పర్యావరణ ప్రేమికుడని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన విధులు చేరిన ప్పటి నుంచి మొక్కలను పెంచి ఆరోగ్యానికి మొక్కలు ప్రాణాధారం అని పరోక్షంగా తెలిపిన వ్యక్తి అని అన్నారు. సూపర్వైజర్ కోదండపల్లి మాట్లాడుతూ 1989లో అనంతపురం జిల్లాలో చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులలో చేరిన సిహెచ్ఓ అతీఫ్ ఖాన్ హెల్త్ అసిస్టెంట్‌గా 2005 వరకు 16 సంవత్సరాల 10 నెలలు అవిశ్రాంతంగా విధులు నిర్వహించారని అన్నారు అనంతరం హెల్త్ సూపర్వైజర్ గా టీబి డిపార్ట్మెంట్లో 2009 వరకు నాలుగు సంవత్సరాలు ఎంపీహెచ్వోగా విధులు నిర్వహించారన్నారు. అనంతరం సిహెచ్ఓగా కర్నూలు జిల్లా దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించి అక్కడి నుంచి శాంతిపురంకు బదిలీ అయ్యారని 2019 నుండి ఇప్పటివరకు వివాద రహితుడుగా ఉంటూ అజరామర సేవలు అందించారన్నారు. చివరగా సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ 1989 నుంచి ఇప్పటివరకు తన విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఎంతో సహకరించారని కుప్పం ప్రాంతంలో శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తోపాటు ప్రజలు అత్యంత సున్నితమైన మనస్తత్వం కలిగిన వారన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించి తనకు సహకరించారని, తన సహచర సిబ్బంది వైద్యవృత్తి పట్ల అంకిత భావం కలిగిన వారన్నారు. తన కుటుంబ సభ్యులు ఏనాడు విధులలో ఆటంకం కలిగించలేదని ఇద్దరు కుమారులు పైచదువులు చదివి వృత్తిరీత్యా ఉద్యోగాలలో స్థిరపడ్డారని అన్నారు. వైద్యాధికారులు, సహచర సిబ్బంది తన పట్ల అభిమానం చూపించే వారని వారి ఆత్మీయతను జీవితాంతం మరచిపోనని తెలిపారు. అనంతపురం ప్రజలను వదిలి వెళ్లాలంటే మనసొప్పడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం వైద్య సిబ్బంది సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ దంపతులను దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసాద్, సూపర్వైజర్లు కోదండపాణి, శశికళ, యూడీసీలు సూర్యప్రకాష్, రమేష్, సురేష్, స్టాఫ్ నర్సులు దేవి కళ్యాణి, రాధ, ఫార్మసిస్ట్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ శంషాద్, ఎమ్మెల్ హెచ్పీలు ఏఎన్ఎంలు ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకరణలో పేదలకు అన్యాయం చేస్తే పోరాటం

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పరిశ్రమలకు భూసేకరణలో ప్రభుత్వం 2013చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు వచ్చిన ఆయన కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ గూడూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సేకరిస్తున్న భూముల విషయం లో పేదలు ఆందోళన చెందుతున్నారన్నారు.



భూసేకరణ చట్టం2013 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీసిఎం పవన్ కళ్యాణ్‌లు చొరవ చూపాలన్నారు. మోదీ వద్ద చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్‌కు ప్రాధాన్యత ఎక్కువగా ఉందన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. సింధు జలాలను పాక్‌కు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. చిల్లకూరు మండలంలోని క్రిస్ సిటి సెజ్‌లో భూములను 2016, 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. 267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకుతో అధికారులు నష్టపరిహారం చెల్లించక పోవడం దారుణమన్నారు. ప్రస్తుతం అధికారులు చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ప్రతి గ్రామాల దగ్గర సబ్‌- వేలు ఏర్పాటు చేయడంతో పాటు, పొలాలకు వెళ్లేందుకు రైతులకు సౌకర్యం కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, చిన్నం పెంచలయ్య, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

## అమీర్‌కు రాజనేని చేయూత

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తొణుకుమాల గ్రామానికి చెందిన అమీర్‌కు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికంగా చేయూత అందించారు. మూడు రోజుల క్రితం ముత్తుకూరు మండలం బావి తోపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలవ్వడంతో అతన్ని నెల్లూరులో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. హాస్పిటల్ వైద్యులు బ్రెయిన్‌కు వెంటనే ఆపరేషన్ చేయా లని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడును సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన ట్రస్ట్ సభ్యుడైన బాబు ద్వారా రూ.20వేలను హాస్పిటల్‌కి వెళ్లి అమీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పేదవారికి సాయం అందించేందుకు మా అడ్రస్ ఎప్పుడు ముందుంటుందని, అమీర్ కుటుంబానికి ట్రస్టు తరుపున సహాయ, సహ కారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.



## పలమనేరులో గంగ చాటింపు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక మారెమ్మ దేవాలయంలో బుధవారం పలమనేరులో గంగ చాటింపుసందర్భంగా మారెమ్మ తల్లికి గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు పూజలు నిర్వ హించారు. అనంతరం అక్కడ నుండి బ్యాండ్ వాయిద్యాలతో పూజా సామాగ్రిని సాంప్రదా యంతో తీసుకువచ్చి గంగమ్మ గుడిలో గంగమ్మతల్లికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాత్రి 11 గంటలకు గిరిగెకు పూజలు నిర్వహించి గుండు బావి వద్దనుండి గంగమ్మ ఆలయంలో ప్రతిష్టిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనతా బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, కుట్టి, కిరణ్, విజయ్, అరుణ్, చిన్ని, ఆది, లోకేష్,ఈశ్వర్, మురళి, బిఆర్‌సి కుమార్, జనసేన నాగరాజ్, హరీష్, రామ్మూర్తి, మురళీకృష్ణ, గంగమ్మ గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు రూ.300లు గిట్టుబాటు ఉండాలి

**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలోని ఉపాధిహామీ పథకం కింద పని చేసే కూలీలకు గిట్టు బాటు వేతనం రూ.300 లు తగ్గకుండా చూడాలని వాకాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పేర్కొ న్నారు. బుధవారం వాకాడు పంచాయితీ పరిధిలోని గొల్ల పాలెం గ్రామంలో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ అమృత్ సరోవర్ ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత కూలీలతో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పనులలో శ్రద్ధగా ఉండాలని, అలాగే కొలతల ప్రకారం రోజువారి పని చేసినట్లయితే గిట్టుబాటు కూలీ అందుతుందన్నారు. వేసవికాలం దృశ్య వేసవి తాపానికి గురికాకుండా తెల్లవారు జామునే పనుల ప్రారంభించాలని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకుడు సన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు అన్నారు. బుధవారం కళామందిరంలో శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆకాశ మార్గాన హడావుడిగా వెళ్లిపోయే కవితా జగన్నాధ రథాన్ని భూమార్గం పట్టించిన దీశాలి శ్రీశ్రీ అన్నారు. శ్రీశ్రీ రచనలతో పాటు, శ్రీశ్రీ మీద వచ్చిన 100 పుస్తకాలతో శ్రీశ్రీకి నివాళులర్పించారు. నేటి కవులు శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకుని తమ రచనలలో సామాజిక సమస్యలను ఎత్తిచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, దామోదర్ నాయుడు, జమున, రోజా, భార్గవి, గురుప్రీతం తదితరులు పాల్గొన్నారు.



## మలాలమ్మ ఆలయంలో పెద్దిరెడ్డి ప్రత్యేక పూజలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అక్షయ తృతీయ మరియు తిరుపతి గంగమ్మ చాటింపు సందర్భంగా గంగవరం మండలంలో వెలసిన చాముండేశ్వరి దేవి అనే మలాలమ్మ ఆలయంలో బుధవారం నిర్వ హించిన ప్రత్యేక పూజలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. తిరుపతి నుండి గంగవరం ఫ్లైఓవర్ వద్దకు విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి పెద్దపంజాణి వైఎస్ఆర్సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మేదర సంఘం అధ్యక్షుడు గంగవరం జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్రప్ప ఆధ్వర్యంలో చాముండేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మాజీ మంత్రి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగసాల కృష్ణమూర్తి, హేమంత్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెంగారెడ్డి, ప్రహ్లాద, శ్రీరామ్ రెడ్డి, కోదండ రామయ్య, శ్యామ్, నరేష్ మనోజ్, కిశోర్ నాయుడు, గల్లా మురళి, శశిధర్ నాయుడు, బాగా రెడ్డి, ముజ్జు, మనోజ్, రెడ్డి ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్-2025

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పదవ తరగతి తర్వాత డిప్లమో కోర్సుల లో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ పరీక్ష, పలమనేరులోని 5 పరిక్ష కేంద్రాలలో బుధవారం ప్రశాంతంగా జరిగింది.మొత్తం 1629 మంది విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు కేటాయించగా 1318 మంది హాజరై పరీక్ష రాశారు. హాజరు శాతం 81 శాతం నమోదైనది. ఆర్‌డిఓ పి.భవాని స్పెషల్ స్క్వాడ్ పరిక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష సామగ్రిని ఏపీ ఎస్‌బి టెట్ రూట్ అధికారులకు అందజేయడం జరిగినిది. పాలీసెట్-2025 ఫలితాలను వచ్చే 10 రోజులలో విడుదల చేయనున్నారు. పాలీసెట్-2025ను విజయవంతంగా నిర్వాహించినదుకు సహాయ సహకారములు అందించిన రెవిన్యూ, పోలీసు, విద్య, వైద్య, మునిసిపల్, విద్యుత్, ఆర్టీసి శాఖల వారికి, పాలిసెట్ - 2025 కోఆర్డినేటర్ డా.మహమూద్ కృతజ్ఞతలు తెలిపారు.





## గంగమ్మ ఆలయానికి భూదానం

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం పట్టణంలో వెలిసిన ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థాన పాలకమండలి చేపట్టిన భూదాన కార్యక్రమానికి శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామానికి చెందిన యూనిట్ ఇన్చార్జి గిరిప్రసాద్ 15వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని అందుకున్న ఆలయ కమిటీ అధ్యక్షులు బిఎంకె రవిచంద్రబాబు, పాలకమండలి సభ్యులు దాతను అభినందిస్తూ, వారు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లవేళలా జీవించాలని మనస్పూరా అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గోపీనాథ్, బాలు, మణిగోపాల్, జయరామ్ నాయుడు, మణి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం :డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. బుధవారం చింత గుంటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రష్మిత మాట్లాడుత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులను దూరం చేయవచ్చని డాక్టర్ రష్మిత తెలిపారు.. ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టి కాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటిని జయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. చింత గుంటూరు గ్రామంలో ఓపి ద్వారా 70మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి, వనజ, కలయవాణి, సుజాత, కోకిల, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.



# రూ.10 లక్షల నిధులతో పార్కు అభివృద్ధి

**- ప్రకాశం మునిసిపల్ పార్క్. వాకర్స్ మజ్జిగ మాసోత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు ప్రచారంలో తాను ముందుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ తో కలిసి నడుస్తూ ప్రచారాన్ని మొదలు పెట్టానని, ఇది ఎప్పటికి తాను మరిచిపోలేనని, ఇక్కడ వాకర్స్ కావలసిన సదుపాయాలను కల్పించడం 10 లక్షల రూపాయల నిధులతో పనులు చేపడతామని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు వెల్లడించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతినిత్యం నడక తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజులుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ తరపున వాకర్స్ సభ్యులకు వేసవితాపం దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ అంబలి వితరణ కార్యక్రమాలు. నెలరోజుల నుంచి దాతల సహాయంతో వాకర్స్ అసోసియేషన్ నాయకులు వితరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ వితరణ నెలరోజులు పూర్తిచేసుకుని బుధవారం ముగింపు చేస్తున్న సందర్భంగా అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ నాయకులు వాకర్స్ ఆరోగ్య శ్రేయస్సు కొరకు మెడికల్ క్యాంపులు, ఉచిత రక్తపరీక్షలు లే కాకుండా వేసవితాపాన్ని వాకర్స్‌కు మజ్జిగ, అంబలి నెలరోజులుగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతేకాక పార్క్ అభివృద్ధి కొరకు ప్రభుత్వనిధులతో పనులు చేపడతామన్నారు. బెల్లంకొండ సురేష్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారందరికీ కూడ అభినందనలు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీనాథ్, కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి గురునాథం, ఉపకార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షులు జగన్నాధం, దాసు, మునిరత్నం, బలరామిరెడ్డి, సుబ్బయ్య, రాజేశ్వరి, వెంకటరామి శెట్టి, కోలా లక్ష్మీపతి, మధు, భక్తవత్సలం, వెంకటముని, బుజ్జి, చిన్ని, ఎర్రమరెడ్డి, శంకరయ్య తదితర సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో చత్రపతి శివాజీ మనవడు సంభాజీరాజే ఛత్రపతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు చత్రపతి శివాజీ మనవడు సంభాజీరాజీ చత్రపతి బుధవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి మాజీ శాసన సభ్యులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. వైఎస్ఆర్సిపి నాయకులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులచే ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తీ కలంకారి కందువాను కప్పి వినాయక స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు సురా సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్,తిరుపతి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాషకంఠ ఉదయ్ కుమార్, అస్లాం, జీవీకే రెడ్డి, సోషల్ మీడియా ప్రెసిడెంట్ జై కృష్ణారెడ్డి, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కార్తీక్ యాదవ్, రవి, సతీష్, సూర్య,యాకూబ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశ్వర స్వామి వారి సేవలో ఆర్సీబీ టీమ్ సభ్యులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆర్సీబీ టీమ్ సభ్యులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఆర్సీబీ టీమ్ కెప్టెన్ రజత్ పాటిదార్, వికెట్ కీపర్ జితేష్ శర్మ, ఉమెన్ క్రికెటర్ శ్రేయాంక పాటిల్ లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# వైసీపీకి రాజీనామా చేసిన కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు


**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డిలు బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.తమ రాజీనామా పత్రా లను వైసీపీ కేంద్ర కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపినట్లు తెలియజేశారు.అలాగే వైసీపీ నాయ కులు కట్టా కోటరెడ్డి,మేనకూరు సర్పంచ్ సిహెచ్ సురేష్,నాయుడుపేట మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య,అటివరం ఎంపీటీసీ సభ్యులు శేఖర్ లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.



సందర్భంగా మేనకూరులోని తమ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తమ సొంత ఊరు మేనకూరు గ్రామాభివృద్ధిని ఆకాంక్షిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు కట్టి,ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు అనేక అవమానాలకు గురి చేయడంతో మనస్థాపానికి గురైన తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులందరితో చర్చించి, రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటామని తెలిపారు.వైసీపీలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మేనకూరు గ్రామాన్ని టెంపుల్ విలేజ్ గా తీర్చిదిద్దామని తెలిపారు. మేనకూరులో పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.అలాగే శివాలయం ముందున్న కోనేరును అభివృద్ధి చేస్తామన్నారు.మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సహకారంతో తిమ్మాజీ కండ్రిక కాజ్ వే నిర్మించడం జరిగిందన్నారు. 2005లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషితో మేనకూరులో సెజ్ ఏర్పాటుకు తమ వంతు పాత్ర పోషించి,ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మేనకూరు సెజ్ లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగాయని అన్నారు.20 ఏళ్ల క్రితం మేనకూరు లో ఉన్న విభేదాలను పక్కనపెట్టి సెజలో పరిశ్రమల ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా సహకరిస్తున్నట్లు తెలిపారు. మేనకూరు గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీలో చేరాలని కోరారు. మేనకూరు అభివృద్ధితో పాటు గ్రామంలో చెన్నకేశవస్వామి దేవాలయం, రామాలయం, కృష్ణ మందిరం, శివాలయ నిర్మాణాలను కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు తమ సొంత నిధులతో చేపట్టారని తెలియజేశారు. తమ సోదరుడైన కట్టా సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఆయన పార్టీలో చేరితే ఓజిలి,పెళ్లకూరు మండలాలతో పాటు నాయుడుపేట రూరల్ మండలంలో ఉన్న తమ సోదరుడు కట్టా సుధాకర్ రెడ్డి శ్రేయోభిలాషులు,బంధువులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం వల్ల టీడీపీ మరింత బలం పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ భవిష్యత్తు, నూతన రంగాలలో కోర్సులు పై ఢిల్లీలో ఎస్వీయూ వీసీ ప్రసంగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి. హెచ్.అప్పారావు బుధవారం ఢిల్లీలో ప్రారంభమైన పిఎం-ఉష జాతీయ కార్యశాలలో పాల్గొన్నారు."ఉద్యోగ భవిష్యత్తు,నూతన రంగాల్లో కోర్సులు" అనే అంశంపై ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రెండు రోజులు (ఏప్రిల్ 30 మరియు మే 1) నిర్వహిస్తున్న సందర్భంగా వారు ఎస్వీయూ పక్షాన సమన్వయకులుగా నియమించబడ్డారు. ఈ సెషన్‌లో బెంగళూరు,లక్నో ,పంజాబ్ వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ ,షహీద్ మహేంద్ర కర్మ విశ్వవిద్యాలయాలు భాగస్వాములయ్యాయి. ఉపకులపతి తన ప్రసంగంలో కొత్త టెక్నాలజీ,డేటా సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ వంటి రంగాలలో కొత్త కోర్సులు తీసుకురావాలని, విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలు అందించవలసిన దిశగా పనులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. విద్య,పరిశ్రమల మధ్య అనుసంధానం పెంచి, పరిశ్రమలతో కలిసి కోర్సులు రూపొందించడం,ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు చేయించటం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం పెరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయుల శిక్షణ,డిజిటల్ మాధ్యమాల వాడకం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్న అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రూసా కో-ఆర్డినేటర్ ఆచార్య రమశ్రీ, రూసా సిఇఒ, వంశీ రాయల్ కూడా పాల్గొన్నారు. వీరు క్లస్టర్ విశ్వవిద్యాలయాల తరపున ప్రదర్శన సిద్ధం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు.ఈ ప్రదర్శనకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారులు, యూజీసీ సభ్యులు, ఇతర విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మంచి స్పందన చూపించారు.




## ఘనంగా శ్రీ భృగు మహర్షి, శ్రీ శ్రీనివాస మఖి తిరునక్షత్రోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైఖానస అచార్యులు శ్రీ భృగు మహర్షి, శ్రీ శ్రీనివాస మఖి తిరునక్షత్రోత్సవాలు బుధవారం సాయంత్రం తిరుమలలో ఘనంగా జరిగాయి.తిరుమల ఆస్థాన మండపంలో టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, వైఖానస దివ్య సిద్ధాంత వర్ధినీ సభ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.వైఖానస ఆగమ పండితులు ప్రభాకరాచార్యులు, వైఖానస దివ్య సిద్ధాంత వర్ధనీ సభ అధ్యక్షులు రాఘవ దీక్షితులు, కార్యదర్శి శ్రీనివాస దీక్షితులు పాల్గొని ఆ ఇద్దరు మహానుభావులు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



# 4వ తేదీ నీట్ - 2025 పరీక్షల నిర్వహణ

**- పరీక్షలకు హాజరు కానున్న 710 మంది విద్యార్థులు**
**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** మే 4 వ తేదీ న జరగనున్న నీట్ – 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నీట్ – 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలు,జేసి జి.విద్యాధరి లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న పరీక్షలు జిల్లా కేంద్రంలోని పివికేఎన్ డిగ్రీ కళాశాల నందు 432 మంది సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల 278మంది ల్లో మే 4న ఆదివారం మద్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ ల సహాయంతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షా సెంటర్లకు నిర్దేశించిన ప్రాంతం అవతల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండడానికి షామియానా, నీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా హాల్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం ఆంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. మొబైలు ఫోన్ లను భద్రపరచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరఫున, పోలీస్ తరఫున ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలను ఆర్మ్ పోలీస్ లతో కూడిన ఎస్కార్ట్ తో పరీక్షా కేంద్రాలకు తరలించాలని, దీన్ని పూర్తి స్థాయిలో వీడియో గ్రఫీ, ఫోటోగ్రఫీ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశానికి డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిఈఓ వరలక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరడి గుంట పంచాయతీ జో కొత్తూరు గ్రామంలో శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోగ్రామస్తుల ఆహ్వానం మేరకు టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి బుధవారం పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ అరడిగుంట టిడిపి పంచాయితీ అధ్యక్షుడు రమేష్ నాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం నాయకులు మణి హరీ సీన సుబ్రమణ్యం రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## జన గణనతో పాటు కులగణన నిర్ణయం శుభ పరిణామం

**-కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై అక్కినపల్లి లక్ష్మయ్య హర్షం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.జన



గణనతోపాటు కుల గణన చేయాలని దేశంలో బీసీలు ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాయని అన్నారు. 1931లో జరిగిన జన గణన తరువాత తరువాత ఇన్నేళ్లకు దాంతోపాటు కుల గణన కూడా చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు.ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.



## వార్డు సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, సప్తగిరి కట్ట, ఎల్ఏ సాగరం సెంటర్ ప్రాంతాల్లో మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లాతో కలిసి రహదారులు, డ్రైనేజీలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చోటు చేసుకోక పోవడంతో ఎక్కడా చూసినా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్శాఖ మంత్రి పొంగూరు నారాయణ రెండు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు రూ 4 కోట్లు మంజూరు చేసి ఉన్నారు. ఈ నిధుల ద్వారా ఆయా మున్సిపాలిటీలలో చేపట్టాల్సిన రహదారులు, డ్రైనేజీల ఇతర సమస్యలపై పరిశీలించి ప్రణాళికలు సిద్ధం చేయిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, గూడూరు సుధీర్రెడ్డి, అవధానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కిబిగ్ షాక్..
## ఎంపీటీసీ శేఖర్ రాజీనామా

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే సర్పంచ్లు, నాయకులు మొదలుకొని..కీలక నేతలు, కింది స్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్బై చెప్పేస్తున్నారు. ఇక, తాజాగా, ఓజిలి మండలం అత్తివరం గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఎంపీటీసీ శేఖర్ బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మెయిల్ ద్వారా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు శేఖర్ తెలిపారు. ఎవరితో ఎటువంటి విభేదాలు లేవన్నారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తానని తెలిపారు.



## మల్లాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అక్షయ తృతీయ, శ్రీ తిరుపతి గంగమ్మ చాటింపు సందర్భంగా పురస్కరించుకొని శ్రీ చాముండేశ్వరి దేవి అలియాస్ మలాలమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు పుంగనూరు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు పలమనేరు గంగవరం బైరెడ్డిపల్లి పెద్దపంజాణి నాయకులు ఘన స్వాగతం పలికారు. మేదర సంఘం అధ్యక్షుడు గంగవరం జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్రప్ప ఆధ్వర్యంలో శ్రీ చాముండేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో అమ్మవారిని దర్శించు కుని మాజీ మంత్రి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ మంత్రితో మొగసాల కృష్ణమూర్తి, హేమంత్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెంగా రెడ్డి, ప్రహ్లాద, శ్రీరామ్ రెడ్డి, కోదండ రామయ్య, శ్యామ్, నరేష్ మనోజ్, కిశోర్‌నాయుడు, గల్లా ము రళి, శశిధర్ నాయుడు, బాగారెడ్డి, ముజ్జు, మనోజ్, రెడ్డి ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శించుకున్న శ్రీలంక మాజీ రాష్ట్రపతి నందసేన గోటబయ రాజపక్సే

తిరుమల, మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శ్రీలంక మాజీ రాష్ట్రపతి నందసేన గోటబయ రాజపక్సే దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల శ్రీలంక మాజీ రాష్ట్రపతి నందసేన గోటబయ రాజపక్సే మాట్లాడుతూ భారత్ పై ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.



## మీ గ్రామానికి చెత్త సేకరణ బండి వస్తుందా? డీజీపీఓ

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** మీ గ్రామానికి చెత్త సేకరణ రిక్షా బండి వస్తుందా? చెత్త సేకరణ జరుగుతుందా! వారంలో ఎన్ని రోజులు వస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి పంచాయితీ అధికారిణి సుశీల దేవి ఆరా తీశారు.బుధవారం ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని (కంపోస్ట్యార్డ్) పనితీరును బుధవారం చేపట్టారు.ఆ ప్రాంతాన్ని పరిశీలించి గ్రీన్ అంబాసిడర్ లు ఏ విధమైన పద్ధతిలో చెత్త సేకరణ జరుగుతోందని ప్రశ్నించారు. సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో సేకరించిన చెత్త ద్వారా కృత్రిమ కంపోస్ట్ ఎరువును ఉత్పత్తికి ఉపయోగించాలని సూచించారు.పర్యవేక్షణ అనంతరం పంచాయతీ పరిధిలో ఉన్న కొప్పారెడ్డి పాలెం గ్రామంలోని పురవీధులను పరిశీలించారు. మీ గ్రామంలో ని తడి పొడి చెత్త లను సేకరించి తీసుకువెళ్లడానికి బండి వారంలో ఎన్ని రోజులు వస్తుందని ప్రశ్నించారు. వారంలో మూడు రోజులు మాత్రమే వస్తుందని సమాధానం ఇచ్చారు.ఆశించిన మేర కృత్రిమ సంపద తయారీ కేంద్రంలో పరిస్థితులు లేవని,ఇంకా అభివృద్ధి చేసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రవీంద్రబాబు, ఎంపీడీవో గోవర్ధన్, ఇన్చార్జి కార్యదర్శి రామయ్యలు పాల్గొన్నారు.



## పలమనేరులో ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష



**పలమనేరు, మేజర్ న్యూస్:** పదవ తరగతి తర్వాత డిప్లమో కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ పరీక్ష, పలమనేరులోని 5 పరిక్ష కేంద్రాలలో బుధవారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 1629 మంది విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు కేటాయించగా 1318 మంది హాజరై పరీక్ష రాశారు.హాజరు శాతం 81 శాతం నమోదైనది.ఆర్ డి ఓ పి. భవాని స్పెషల్ స్క్వాడ్ పరిక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష సామగ్రిని ఏపీ ఎస్ బి టెట్ రూట్ అధికారులకు అందజేయడం జరిగినిది. పాలీసెట్-2025 ఫలితాలను వచ్చే 10 రోజులలో విడుదల చేయనున్నారు. పాలీసెట్-2025ను విజయవంతంగా నిర్వాహించినదుకు సహాయ సహకారములు అందించిన రెవిన్యూ, పోలీసు, విద్య, వైద్య, మునిసిపల్, విద్యుత్, ఆర్టీసి శాఖల వారికి,పాలిసెట్ - 2025 కోఆర్డినేటర్ డా. మహమూద్ కృతజ్ఞతలు తెలిపారు.

## గంగమ్మ ఆలయానికి భూదానం చేసిన గిరిప్రసాద్



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థాన పాలకమండలి చేపట్టిన భూదాన కార్యక్ర మానికి శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామానికి చెందిన యూనిట్ ఇన్చార్జి గిరిప్రసాద్ 15వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని అందుకున్న ఆలయ కమిటీ అధ్యక్షులు బిఎంకె రవిచంద్రబాబు, పాలకమండలి సభ్యులు దాతను అభినందిస్తూ, వారు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లవేళలా జీవించాలని మనస్ఫూరా అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గోపీనాథ్, బాలు, మణిగోపాల్, జయరామ్ నాయుడు, మణి తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరులో గంగ చాటింపు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక మారెమ్మ దేవాల యంలో బుధవారం పలమనేరులో గంగ చాటింపు సందర్భంగా మారెమ్మ తల్లికి గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి బ్యాండ్ వాయిద్యాలతో పూజా సామాగ్రిని సాంప్రదాయంతో తీసుకువచ్చి గంగమ్మ గుడిలో గంగమ్మ తల్లికి ప్రత్యేక



అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాత్రి 11 గంటలకు గిరిగెకు పూజలు నిర్వహించి గుండుబావి వద్దనుండి గంగమ్మ ఆలయం లో ప్రతిష్టిస్తారు. అనంతరం గంగమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనతా బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, కుట్టి, కిరణ్, విజయ్, అరుణ్, చిన్ని, ఆది, లోకేష్,ఈశ్వర్, మురళి, బి ఆర్ సి కుమార్, జనసేన నాగరాజ్, హరీష్, రామ్మూర్తి, మురళీకృష్ణ, గంగమ్మ గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు అన్నారు. బుధవారం కళామందిరంలో శ్రీ శ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకాశమార్గాన హడావుడిగా వెళ్లిపోయే కవితా జగన్నాధ రథాన్ని భూమార్గం పట్టించిన దీశాలి శ్రీశ్రీ అన్నారు. శ్రీ శ్రీ రచనలతో పాటు, శ్రీ శ్రీ మీద వచ్చిన 100 పుస్తకాలతో శ్రీశ్రీకి నివాళులర్పించారు. నేటి కవులు శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకుని తమ రచనలలో సామాజిక సమస్యలను ఎత్తిచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, దామోదర్ నాయుడు, జమున, రోజా,భార్గవి,గురుప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## మలాలమ్మ ఆలయంలో పెద్దిరెడ్డి ప్రత్యేక పూజలు



పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: అక్షయ తృతీయ, తిరుపతి గంగమ్మ చాటింపు సందర్భంగా గంగవరం మండలంలో వెలసిన చాముండేశ్వరి దేవి అనే మలాలమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. తిరుపతి నుండి గంగవరం ఫ్లైఓవర్ వద్దకు విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి పెద్దపంజాణి వైఎస్ఆర్సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేదర సంఘం అధ్యక్షుడు గంగవరం జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్రప్ప ఆధ్వర్యంలో చాముండేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మాజీ మంత్రి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగసాల కృష్ణమూర్తి, హేమంత్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెంగారెడ్డి, ప్రహ్లాద, శ్రీరామ్ రెడ్డి, కోదండ రామయ్య, శ్యామ్, నరేష్ మనోజ్, కిశోర్ నాయుడు, గల్లా మురళి, శశిధర్ నాయుడు, బాగా రెడ్డి, ముజ్జు, మనోజ్, రెడ్డి ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణితం అంటే భయం పోగొట్టే అబాకస్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** సాధారణంగా విద్యార్థిని విద్యార్థులు గణితంలో మిరాకిల్ గా తీర్చిదిద్దేందుకు కొన్ని పద్ధతులు ఉన్నాయి . వాటి ప్రాచీన పద్ధతులే అయినా ఇటీవల కాలంలోనే వీటికి ప్రాచుర్యం లభిస్తుంది ఈ పద్ధతికి చెందిన డెమో క్లాసు ఇటీ వల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నారు. తమ పాఠశాలకు విద్యార్థి విద్యార్థుల పేరెంట్స్ ఆశ్చర్యపోయేలా అక్కడ విద్యార్థులు పెద్దవాళ్లు సైతం చెప్పలేని ఎంతో క్లిష్టమైన లెక్కనైనా చిటికెలో ఇట్టే చెప్పేయడం చూసి వారు ముక్కున వేలేసు



కుంటున్నారు పోనీ అలా టక్కున లెక్కలు చెప్పే విద్యార్థులు ఏమైనా చాలా మేధావుల అంటే అది కుడా కాదు! వాళ్ళు కూడా సాధారణ విద్యార్థులే మరి వాళ్ళు అంతటి క్లిష్టమైన గణిత సమస్యలను అంత సులువుగా ఎలా సాల్వ్ చేయగలిగారు వీటన్నిటికీ సమాధానం తెలు సుకోవాలంటే మన తిరుపతిలో డాక్టర్ ఆర్కే రెడ్డి, ఆర్కే విమల వారి ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ అసాధారణ విద్యార్థులను కూడా అద్భుతాలు సృష్టించేలా తయారు చేసే విధంగా శిక్షణ ఇస్తున్న ఏకైక అబాకస్ విద్యా సంస్థ ఆర్కే అబాకస్ అని తెలిపారు. అబాకస్ అంటే ఏంటి అబాకస్ అనే లాటిన్ పదం గ్రీకు భాషల్లో అబాకస్ అంటే లెక్కించే పలక ( కౌంటింగ్ టేబుల్) ప్రస్తుతం మన వాడే కంప్యూటర్లు క్యాలిక్యులేటర్లు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలన్నీ దీని మూలసూత్రం ఆధారంగానే కనిపెట్టబడ్డాయని పూర్వీకులు గుర్తించి వాటి ఆధారంగానే చాంటింగ్ ఉద్భవించిందని తెలిపారు మన దేవాలయాలలో పూజారులు సైతం పూసల లెక్కింపుతో దేవుని స్మరించుకుంటూ ఉండేవారని మహర్షులు,మునులు నుండే ప్రారంభమైనదని తెలుస్తోంది. మనకు క్రీస్తుపూర్వం రోజుల్లోనే ఈ విధానం అమల్లో ఉండేదని తెలుస్తుంది అప్పట్లో గణిత సమస్యలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్రేమ్లో పూసలను ఉంచి, లేక్కించి, చిటికేలో పరిష్కరించేవారు అని సంస్థ డైరెక్టర్ విమల తెలిపారు. మెస్పొటోనియా, గ్రీకులు,చైనీయలు, రోమన్లు నాగరికతలో అబాకస్ విధానం అమలులో ఉండేదని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది క్రీస్తు శకం తర్వాత ఈ విధానాన్ని భారతీయులు కూడా ఉపయోగించినట్టు "అభిధర్మ కోశం"అనే గ్రంథంలో ఆధారాలు ఉన్నాయని చెప్పబడింది భయపడకుండా ఉండేందుకు ఆవిర్భావించిన ప్రాచీన విధానమే ఈ అబాకస్ అంటున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం

**గుడిపాల, మేజర్ న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. బుధవారం చింత గుంటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాడాక్టర్ రష్మిత మాట్లాడుత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులను దూరం చేయవచ్చని డాక్టర్ రష్మిత తెలిపారు.. ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల



సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. చింత గుంటూరుగ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి, వనజ, కలయవాణి, సుజాత, కోకిల, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి సీఎం లక్ష్యం..

**- ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మహిళల ఆర్థిక అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం తెలిపారు. బుధవారం కుప్పం మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ మందిరం నందు కడా పీడి వికాస్ మరమ్మాత్ ఆధ్వర్యంలో ఫ్రంట్ టైర్ మార్కెట్స్ వారు నిర్వహించబోవు శిక్షణ మహిళల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణకు ఎంపికైన మహిళలకు కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో మహిళలను అన్ని రంగా ల్లో ముందుకు తేవాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. మహిళలు డిజిటల్ పై అవగాహన పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, జనసేన నేత నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్ శిక్షణ శిబిరం



**కేవిబి పురం, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్ శిక్షణ శిబిరం కే వి బి పురం మండలంలో ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ఈరోజు ముగింపు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్, నోడల్ ఆఫీసర్ ఏ ఎం ఓ శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ స్కౌట్ అండ్ గైడ్స్ ఈ సమాజానికి చాలా ఉపయోగకరమని విద్యార్థి దశ నుండి ఇలాంటి శిక్షణ లో అభివృద్ధి పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్, శంకరయ్య అసిస్టెంట్ మధు %వీజూ%-2 రవికుమార్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, సుకన్య, ఎంఆర్సి స్టాఫ్ సూపర్ పాల్గొనడం జరిగింది.

## ప్రశాంతంగా తెదేపా గ్రామ కమిటీల ఎన్నికలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గుడిపాల మండల పరిధిలోని పలు గ్రామ కమిటీ ఎన్నికలు బుధవారం ప్రశాంతం గా జరిగాయి. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వ ర్యంలో, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ చౌదరి, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పర్యవేక్షణలో గుడిపాల మండల పరిధిలోని నారగల్లు, ఎ.ఎల్.పురం, వెంగమాంబపురం, కమ్మతిమ్మపల్లి, కృష్ణ జమ్మాపురం, కుప్పిగానిపల్లి గ్రామపంచాయతీలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి కమిటీ ఎన్నికలు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు రేపు, ఎల్లుండి జరుగుతాయని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి హాయ గ్రీవ ఆలయం మహా కుంభాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపాయినాయుడు పేట మర్రి మంద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ హాయగ్రీవ ఆలయం మహా కుంభాభిషేకం వేడుకల్లో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. గ్రామస్తులు శేష వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భాస్కర్ నాయుడు. సుదర్శన్ నాయుడు. జానకిరామ్. వినయ్. ఢిల్లీ ప్రతాప్. చందు. తదితరులు పాల్గొన్నారు.



## రావి, వేప చెట్లుకు కళ్యాణం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దామర కుప్పం రైస్ మిల్ సమీపంలో రావి వేపచెట్టులకు బుధవారం కళ్యాణం జరిగింది. శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా విష్ణు స్వరూపమైన రావి వేపచెట్టులకు కళ్యాణం జరగడం చూసి చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైస్ మిల్ సమీపంలో రావివేప చెట్టు కలిసి ఉండడం ఇది దైవ స్వరూపంగా భావించి ఆ గ్రామ ప్రజలు పూజలు చేస్తుండేవారు. రావివేపచెట్టు మొదల్లో అరుగును ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. కళ్యాణోత్సవానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామస్తులను ఆహ్వానించారు. కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరగడంతో భక్తులు కళ్యాణాన్ని తిలకించి ముగ్ధులయ్యారు. కళ్యాణ మహోత్సవంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ హేమ శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం హేమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కవిత్వానికి కాదేదీ అనర్హం అంటూ నినదించి, తెలుగు సాహితీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించి నూతన ఒరవడికి నాంది పలికిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు 115వ జయంతి వేడుకలు కార్వేటి నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కేక్ కట్ చేసి శ్రీశ్రీ సాహితీ రంగానికి చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. శ్రీశ్రీ కళావేదికను స్థాపించి దిగ్విజయంగా నడిపిస్తూ శ్రీశ్రీ భావజాలన్ని విశ్వ వ్యాపితం చేస్తున్న అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే 10 ,11 తేదీల్లో ఏలూరులో నిర్వహించబోయే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలను విజయవంతం చేయాలని శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు ఈ కార్యక్రమం ఆర్గనైజింగ్ కార్యదర్శి కరణం గిరిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శివప్రసాద్ ,ఉపాధ్యక్షులు కరణం పురుషోత్తం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటాగరం వెంకటేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కరణం విమలమ్మ, కార్యదర్శులు గణేష్, వేమయ్య, మునిభూషణం, కుమరేషన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అర్జునతపస్సు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్జునతవసు వైభవంగా జరిగింది. అర్జున తపస్సులో భక్తులు వరబడ్డారు. అర్జున వేషధారి తపస్మాన్ను ఒక్కొక్క మెట్టు ఎక్కి భక్తి గీతాలతో భక్తులను అలరింపజేశారు. పై మెట్టు వరకు ఎక్కి వరపడిన భక్తులపై విభూది, నిమ్మ, పూలను విసరడంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని ఆశించారు. అర్జున తపస్మాన్ ను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త పేట నీరజ రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అమాసకు శుభాకాంక్షలు తెలిపిన టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్



**తిరుపతి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ గా నియమితులైన అమాస రాజశేఖర్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నేత, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పి. భువన్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం రాజశేఖర్ రెడ్డి స్వగృహా నికి వెళ్లి భువన్ కుమార్ రెడ్డి, ఆనంద్ బాబు యాదవ్, కూటమి నాయకులు అమాస రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించి డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో అమాస రాజశేఖర్ రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

## శ్రీనివాసులకు నివాళులు



**పెల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన విఓఎ బొడ తొట్టి ప్రమీల భర్త బొడతొట్టి శ్రీనివాసులు తిరుపతిలోని మంగళం సమీపంలోని ఐదు అంతస్తుల భవనం పై నుండి కింద పడి అక్క డికక్కడే మృతి చెందారు. ఈ సందర్భంగా బొడతొట్టి శ్రీనివాసులు మృతదేహానికి వై.య.స్సార్.సి. పి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# అడవులకు నిప్పు పెట్టి పర్యావరణానికి హాని కలిగించొద్దు

**- డిఆర్ఓ సికిందర్ బాబు**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** అడవులకు నిప్పి పెట్టి పర్యావరణానికి. అడవి జంతువులకు ముప్పు కలిగించవద్దు అని కృష్ణాపురం డిఆర్ఓ సికిందర్ పేర్కొన్నారు. ఏర్పేడు మండలం శేషాచలం అడవులలో పశువులు కాపరులు గొర్రెల కాపరులు మూఢ నమ్మకాలతో అడవికి నిప్పు పెట్టుతుండడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శేషాచలం అడవులలో పెట్టే నిప్పులను తమ సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేయడానికి శ్రమించాల్సి వస్తోందని ఆయన తెలిపారు. ఇటీవల అడవులలో పడిన నిప్పులను ఆర్పడానికి వన సంరక్షణ సమితి సభ్యులతో కలిసి తమ సిబ్బంది రాత్రిపూట సైతం అడవులలో మంటలను అదుపు చేయాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు కూడా పడ్డ కొద్దిపాటి నిప్పును ఆర్పడంతో పాటు సమీప గ్రామాలు వారితో మాట్లాడి అడవులలో మంటలు ప్రబలకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. అడవులలో తిరిగే జంతువులు నడక ద్వారా రాళ్లు రాపిడికి గురై మంటలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మూఢ నమ్మకాలతో అడవులకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి ముప్పు కలగడంతో పాటు అరుదైన జంతుజాలము నశిస్తుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. మంటలను అదుపు చేసేందుకు అడవులలో తమ సిబ్బంది బీట్ అధికారులు పురుషోత్తం, శోభారాణి, ప్లాట్ వాచర్ పొన్నారెడ్డి ,15 మంది వన సంరక్షణ సమితి సభ్యులు విశేషంగా కృషిచేసి నంది పర్వతం వద్ద మంటలు అదుపు చేయడంతో ఆయన వారిని అభినందించారు. చదువుకున్న వారు, చదువు లేని వారు అందరూ కూడా అడవులకు నిప్పు పెట్టవద్దని పర్యావరణానికి ముప్పు కలిగించొద్దని సికిందర్ బాబు సూచించారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడం

**: చిత్తూరు డిఫ్ఓ భరణి**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాదామని చిత్తూరు జిల్లా అటవీశాఖాధికారిణి భరణి ఐఎఫ్ఎస్



అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్త కండ్రిగ సమీపంలో ఉన్న ప్రాణ యోగ ఆశ్రమం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెతోపాటు తిరుపతి బయోట్రిం సిఇఓ నరేంద్రన్ ఐఫ్ఎస్ ఇరువురికి ప్రాణ యోగ ఆశ్రమం వ్యవస్థాపకులు కైలాస గురూజీ కుమార్తె కృపా కామాక్షి సాదర స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వారు మొక్కలు నాటి నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రాణ యోగ ఆశ్రమం తలపెట్టిన మొక్కలు నాటే కార్యక్రమం హర్షణీయమని అన్నారు అటవీ ప్రాంతంలో సుమారు రెండు వందల ఏభై పైగా చెట్లను నాటడం కాక వాటిని సంరక్షించాలన్నారు అన్నారు అడవుల పచ్చదనంతోనే వాతావరణం కాలుష్య నియంత్రించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె నగరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య,డి ఆర్ఓ కరణ్ సింగ్, ఎఫ్ బిఓ కుమార్, అటవీ సిబ్బంది ప్రాణ యోగ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గిరిజనులు వారి హక్కులు గురించి తెలుసుకొని అభివృద్ధి చెందాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స ూచనలు మేరకు, శ్రీకాళహస్తి మం డలం ఎంపేడు ఈశ్వరయ్య ఎస్టి కాలనీలో సివిల్ రైట్స్ డేని శ్రీకాళహస్తి సబ్ డివిజ నల్ పోలీస్ ఆఫీసర్ కె నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు హక్కుల గురించి, నూతన చట్టాలను గురించి తెలియజేసి వారికి అన్ని ప్రభుత్వ శాఖలు నుండి సరైన సహకారం అందుతుందా లేదా అని తెలుసుకోవడం జరిగింది. విద్య యొక్క ప్రాధాన్యత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల, పేదరిక నిర్మూ లన కోసం ఏరకమైన పథకాలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎంపీడీవో ఎండి రఫిక్ ఖాన్, శ్రీకా ళహస్తి రూల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం రవి నాయక్, శ్రీకాళహస్తి డిప్యూటీ తాహసిల్దార్, ఏంపేడు పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, మాజీ ఏఎంసీ చైర్మన్ తాడిపర్తి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప తహశీల్దారు సేవలు అభినందనీయం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఉప తహసిల్దారు కోమల సేవలు అభినందనీ యమని వెదురుకుప్పం తహ సిల్దారు బాబు అన్నారు. ఉప తహసిల్దారుగా కోమల బుధవారం పద వీ విరమణ చేశారు. ఏర్పాటుచేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్టిఐ ఫిర్యాదులపై సత్వ రమే స్పందించి సకాలంలో అర్జీదారులకు అందజేయడంలో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. కార్యాలయంకు వచ్చే అర్జీదారుల పట్ల స్నేహభావంతో మెలిగే వారిని ఆయన అన్నారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని ఆయన అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపతహసిల్దారును కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఇ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఉప తహసిల్దారు జయంత్ కుమార్, వెదురుకుప్పం ఉప తహసిల్దారు ఈశ్వర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## మా భూమిని కబ్జా చేస్తున్నారు
# రక్షణ కల్పించండి

**- జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు**

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రక్షణ కల్పించాలని కోరుతూ జీడి నెల్లూరు మండలం తూగుండ్రం రెవెన్యూ పిల్లారి కుప్పం గ్రామానికి చెందిన సుందర రాజు, భార్య రుక్మిణి వారి కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో సుందర్ రాజు కుమారుడు పురుషోత్తం మాట్లాడుతూ తన తండ్రి సుందర రాజు 2013వ సంవత్సరంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం, తూగుండ్రం రెవెన్యూ, పిల్లారి కుప్పం గ్రామంలో సర్వే నెంబర్లు 374 సబ్ డివిజన్ నెంబర్లు 374 /9ఏ, 9బి, 10 ,సర్వే నెంబర్లలో గల 27 సెంట్లు భూమిని తన తల్లి గారైన రుక్మిణి పేరుపై కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి రిజిస్టర్ డాక్యుమెంట్ లతోపాటు, వన్ బి కలదని, గత కొద్ది రోజుల క్రితం తాము గ్రామంలో లేని సమయంలో కబ్జా చేసేందుకు అదే గ్రామానికి చెందిన భూషణ్, కరుణాకర్, సుధాకర్ ,జయచంద్ర, భాస్కర్ శెట్టి, జయచంద్ర మందిడి అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. గతంలో ఆర్డిఓ కార్యాలయం నుండి సర్వేయర్లు సర్వే చేసి హద్దుల నిర్ణయించారుని, కానీ కబ్జాదారులు సర్వేయర్లు నిర్ణయించిన హద్దు రాళ్ళను తొలగించి కబ్జాకు యత్నిస్తున్నారని తెలిపారు. కావున చట్టపరంగా తమకున్న భూమిని కబ్జాదారుల నుండి కాపాడి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులను ఉదయము మరియు సాయంత్రం సమయాలలో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందితో పాటు, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద జనం గుమికూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష జరుగు కేంద్ర సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**తిరుపతి నగర పరిధిలో తొమ్మిది పరీక్ష కేంద్రాలు**

1. శ్రీపద్మావతి గర్ల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్, బాలాజీ కాలనీ, తిరుపతి.
2. పీఎం కేంద్రీయ విద్యాలయ నెంబర్ 1, తిరుపతి, హరే కృష్ణ రోడ్, యం సి ఆర్ కాలనీ, తిరుపతి
3. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎగ్జామినేషన్ హాల్, పద్మావతి నగర్, తిరుపతి
4. ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజ్ (ఆటానమస్) నియర్ లక్ష్మీపురం సర్కిల్ తిరుచానూర్ రోడ్, తిరుపతి
5. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ (టీటీడీ) వింగ్-ఏ, ఎస్ వి యూనివర్సిటీ నియర్ శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి
6. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ అండ్ పీజీ కాలేజ్ (టిటిడి) వింగ్ - బి, ఎస్ వి యూనివర్సిటీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి
7. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ తిరుపతి
8. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ (టిటిడి) నియర్ సంస్కృత విద్యాపీఠం, ఎల్ఐసి రోడ్, బాలాజీ కాలనీ తిరుపతి
9. ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ (టిటిడి) వింగ్ ఏ, ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ (టీటీడీ) వింగ్ - ఏ, బాలాజీ కాలనీ తిరుపతి
10. డి ఆర్ డబ్ల్యు జూనియర్ కాలేజ్, గూడూర్, జడ్పీ హైస్కూల్ రోడ్, గూడూరు.

ఈ సమావేశంలో వైద్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్స్,విద్యా శాఖాదికారులు, నీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్నకు టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాల సమర్పణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారికి (అప్పన్న) టీటీడీ చైర్మన్ బీ. ఆర్. నాయుడు బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. టీటీడీ 1996వ సంవత్సరం నుంచి టీటీడీ తరుపున వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు.సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయతృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరఫున టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జ్ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### రేపు కోదండ రామస్వామివారి ఆలయంలో

# పుష్పయాగానికి అంకురార్పణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో మే3వ తేదీన పుష్పయాగం సందర్భంగా మే 2న సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. మే 3న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.1,000 చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్ప



యాగంలో పాల్గొనవచ్చు. కోదండ రామాలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు.







వెంకట రామచంద్ర యాదవ్ టీటీడీలో పదవి విరమణ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ రాష్ట్రయాదవ సంఘం అధ్యక్షుడు నరసింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, కోడూరి బాలసుబ్రమణ్యం, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళి, తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు, దంపూరి భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, రాష్ట్ర యువత సెక్రటరీ శ్రీధర్ వర్మ, టిడిపి నాయకులు మహేష్, రామారావు, రామచంద్ర యాదవ్, టీడీపీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పుష్పావతి దంపతులను సత్కరించారు.

## శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోఐడియథాన్-2025

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆధ్వర్యంలో "ఐడియథాన్-2025" పేరుతో "స్థిరమైన పర్యావరణానికి నూతన ఆవిష్కరణలు ఐడియథాన్-2025: స్థిరమైన పర్యావరణానికి నూతన ఆవిష్కరణలు %-% ఆలోచనల ప్రదర్శన పోటీ ఏ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి ఆధ్వర్యంలో "ఐడియథాన్-2025" పేరుతో "స్థిరమైన పర్యావరణానికి నూతన ఆవిష్కరణలు" అనే అంశంపై ఆవిష్కరణల ప్రదర్శన పోటీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం న్యూ ఢిల్లీ సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. జోస్న సహ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.సుజాత నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐఎస్‌సీ బెంగళూరుకు చెందిన సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎన్.చాణక్య ప్రారంభించారు. వారు పర్యావరణ పరిరక్షణ కోసం స్థిరమైన వనరులను వినియోగించడంపై ఒక ప్రేరణాత్మక ముఖ్యోపన్యాసం ఇచ్చారు.



వారి ప్రసంగం యువ ప్రతిభావంతులను శాస్త్రీయ దృష్టితో సాంకేతిక పరిష్కారాలపై ఆలోచించేందుకు ప్రేరేపించింది. దేశవ్యాప్తంగా ఉన్న పలు విద్యా సంస్థలకు చెందిన వివిధ విభాగాల నుండి 51 బృందాలుగా ఏర్పడిన 90 మంది పాల్గొన్నారు. పోటీలను మరింత లక్ష్యపూర్వకంగా నిర్వహించేందుకు లైఫ్ సైన్సెస్, మల్టీడిసిప్లినరీ, ఇంజనీరింగ్ అనే మూడు విభాగాలుగా బృందాలను విభజించారు. పోటీలను విశ్లేషించేందుకు విశిష్ట న్యాయనిర్ణేతల బృందం రూపొందించబడింది. డా.మామిల్లా రవిశంకర్, డా. అంబరిష్ సక్సేనా, పి.శివాజీ (పర్యావరణ కార్యకర్త, తిరుపతి), ప్రొఫెసర్ జె.కాత్యాయనీ, ప్రొఫెసర్ ఎం.విద్యావతి, డా. జె.సూర్యకుమార్‌లు భాగంగా ఉన్నారు. బృందాల ఆవిష్కరణలను వినూత్నత, సాధ్యకత, సామాజిక ప్రభావం అనే ప్రమాణాల ఆధారంగా మదింపు చేశారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలను పొందిన బృందాలకు నగదు బహుమతులు అందజేయబడ్డాయి. మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.6 వేలు, మూడవ బహుమతి రూ.3,000. అంతేకాకుండా, ప్రత్యేక న్యాయనిర్ణేతల బహుమతిగా రూ.1,000ను కూడా వాలెడిక్టరీ కార్యక్రమం లో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ అధ్యక్షత వహించారు. "ఐడియథాన్-2025" యువ ఆవిష్కర్తలలో సృజనాత్మకతను, అంతరశాఖల మధ్య సమన్వయాన్ని, వ్యాపారవేత్తలుగా ఆలోచించే శక్తిని అభివృద్ధి చేసే ఓ చైతన్యవంతమైన వేదికగా నిలిచింది. ఈ విశ్వవిద్యాలయం భవిష్యత్తులోను ఇలాంటి స్థిరత్వం, శాస్త్రీయ దృక్పథం, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో ముందుండనుంది.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణంలో కొత్తపల్లి భాస్కరయ్య వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన గంగ జాతర



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కెవిబి పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిక దళిత వాడలో వైభవంగా గంగ జాతర జరిగింది. మంగళార అర్ధరాత్రి అమ్మవారి ప్రత్యేకంగా అలంకరించి పూర్వ వీధులలో ఊరేగించారు. బుధవారం ఉదయం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పొంగలి పెట్టి నైవేద్యం సమర్పించారు, గంగమ్మ జాతర మహాకుంభమేళా సాధువులు వేషధారణ ప్రత్యక ఆకర్షణగా నిలిచింది. గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలు కన్ ఏర్పాటు చేశారు. రాత్రి అమ్మవారికి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా అర్జునుని తపస్సు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అమ్మపల్లి పంచాయతీ కృష్ణాపురం జిల్లా సమీపంలో ఉన్న ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అర్జునుని తపస్సు కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిళ రెడ్డిని గృహ నిర్బంధం ప్రతిపక్షాలు గొంతు నొక్కడమే : కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిని హౌస్ అరెస్ట్ ప్రతిపక్షాలు గొంతు నొక్కడమేనని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నేత తలప దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతి రాజధానిని పరిశించడానికి ఉద్దండరాయుని పాలెంలో షర్మిల రెడ్డి పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షురాలూ నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. 2015 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దండరాయుని పాలెం వద్ద శంకు స్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల రెడ్డి నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు ప్రజాస్వామిక దేశంలో చెల్లవని అమరావతి రాజధానిలో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు, ప్రతిపక్షాలకు ఎంతైనా అవసరం ఉందని కావున ఇటువంటి గృహనిర్బంధాలను కలుగజేసి ప్రజలను అయోమయంలోకి ప్రభుత్వాలు నెట్టివేస్తున్నాయి అని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజలు వైపు పోరాటం చేస్తుందని ఇటువంటి చర్యలు సరికావని తెలియజేశారు.

## కార్మిక దినోత్సవం వేడుకలను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలో మేడే కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలని ఐఎఫ్టియు డివిజన్ నాయకులు జాకీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ఐఎఫ్టియు కార్యాలయంలో మేడే కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఉదయం 8 గంటలకు జండా ఆవిష్కరణ అనంతరం9 గంటలకు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. నుంచి 300 మంది కార్మికులతో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ భవన వద్ద సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు రాయపనేని హరికృష్ణ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు జి భారతి. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి. కోశాధికారి కల్పన నాయకులు స్వర్ణ, జహీరా బేగం, శాంత కుమారి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## గోపీనాథ్ యోగి జయంతి వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని బైరుగానిపల్లి శ్రీ విశ్వశాంతి యోగ ఆశ్రమం నందు డాక్టర్ గోపీనాథ్ యోగి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆశ్రమ ఆవరణలో ఉదయం గణపతి హోమం, గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, రోడ్డు ప్రక్కన గల అభాగ్యులకు భోజనం ప్యాకెట్లను అందజేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. అనంతరం రాత్రి సమయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి గణేష్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో అమరావతికి మహర్దశ

**- జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, కోదండ యాదవ్**



చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహర్దశ వచ్చిందని చిత్తూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పదండి యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వ పరిపాలన లో జగన్మోహన్ రెడ్డి ఓర్వలేనితనానికి, విష సంస్కృతి రాజకీయాలకి గురై అమరావతి రాజధాని పనులు ఆగిపోయి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఆర్థికంగా 20 సంవత్సరాలు వెనకబడడం జరిగిందని, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో పునర్నిర్మాణం పనులు పునఃప్రారంభమై, ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మేధావులు విజ్ఞులు, విద్యార్థులు, సర్వత్ర అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి ప్రాజెక్టకు సంబంధించిన తాజా అంచనాలు, నిధుల కేటాయింపులు, నిర్మాణ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి మొత్తం అంచనా వ్యయం రూ. 65,000 కోట్లు ఖర్చు అవుతుందని, ప్రథమ దశ వ్యయం: ప్రథమ దశ అభివృద్ధికి రూ. 15,000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో వరల్డ్ బ్యాంక్ ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి రూ. 13,600 కోట్లు మంజూరు చేయగా, కేంద్ర ప్రభుత్వం రూ. 1,400 కోట్లు మంజూరు చేసిందని, ముఖ్య నిర్మాణాలు మరియు వాటి ఖర్చులు, సచివాలయం నిర్మాణానికి రూ. 4,688.82 కోట్లు అంచనా వ్యయం ఉంది. ఈ నిర్మాణం %×+దీజ% గ్రీన్ న్యూ బిల్డింగ్స్ ప్లాటినం స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతున్నారు. ప్రధాన రహదారులు: 360 కిలోమీటర్ల ట్రంక్ రహదారుల నిర్మాణానికి రూ. 11,471 కోట్లు కేటాయించబడ్డాయి. ఇందులో అసెంబ్లీ భవనం, హైకోర్టు కాంప్లెక్స్, ఇతర పరిపాలనా భవనాల నిర్మాణం కూడా ఉంది. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో అమరావతి అభివృద్ధికి రూ. 6,000 కోట్లు కేటాయించింది. ఏపీ సీఆర్డీఏ నిధులు: ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (%ూజ=ణూ%) కి 2024-25 బడ్జెట్‌లో రూ. 1,051 కోట్లు కేటాయించబడ్డాయి, ఇది గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు రెట్టింపు, ప్రాజెక్ట్ సమగ్రత,ప్రాజెక్టను 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 మే నెల 2 వ తేది అమరావతి రాజధాని నిర్మాణ పునఃప్రారంభ కార్యక్రమానికి ఆంధ్రకు రప్పించడం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చతురతకు, అనుభవంతో కూడిన భవిష్యత్తు ప్రణాళికలు, ఆలోచన విధానానికి నిదర్శనం కావున చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ, ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెన్షనర్ల ఉసురు పోసుకుంటున్న కూటమి ప్రభుత్వం



చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ : ఉద్యోగులు , పెన్షనర్ల కు కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపింది విమర్శించారు రాష్ట్ర ఉద్యోగ పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి. చిత్తూరు పర్యటనలో భాగంగా వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ విజయానందరెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనకు రాష్ట్ర ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘం వైస్ ప్రెసిడెంట్ విజయసింహారెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగులకు అండగా ఉంటాం, స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తాం అని వాగ్దానాలిచ్చి ఇప్పుడు ఆ హామీని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కుతొందని అన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖు జీతాలు ఇస్తామని ప్రగల్భాలు పలికి కేవలం ఒక్క నెల మాత్రమే అమలు పరిచింది అని విమర్శించారు. చిన్న చిన్న ఉద్యోగులకైతే నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో రెండేళ్లు కరోనా మహమ్మారి వల్ల రాష్ట్ర రెవిన్యూ తగ్గి ఉద్యోగులకు జీతం ఆలస్యమైంది వాస్తవం కానీ నాటి ప్రభుత్వం ఏ ఒక్క ప్రభుత్వ పథకం ఆపింది లేదన్నారు.ఓ పక్క గ్రామ సచివాలయ ఉద్యోగులను కుదిస్తూ, మరో పక్క వాలంటీర్ వ్యవస్థను నాశనం చేసి వాళ్లను రోడ్డు మీద పడేశారని విమర్శించారు.రైతు భరోసా ఉద్యోగులను కూడా రోడ్డున పడేశారన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ వద్ద కూడా అపద్దం ఆడించిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదే అని , ఎక్కడ ఇచ్చారని అడిగితే భవిష్యత్తులో ఇస్తామని బుకాయిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ఉద్యోగస్తుల మీద రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేయటమేకాకుండా వారికి పార్టీ ముద్ర వేసి పోస్టింగ్‌లు ఇవ్వకుండా, జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని విమర్శించారు. నిజాయితీ గల ఉద్యోగులు నిఖార్సుగా ఉద్యోగం చేస్తే కూడా వారిని కూడా వేధిచడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, పెనువేలు సింహా, రెడ్డప్ప , రాజారెడ్డి, పెరుమాళ్ రెడ్డి, మొగిలయ్య, దండపాణి, రాజరత్నం రెడ్డి, జ్ఞానజగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శాఖ ఏడి పదవీ విరమణ



వాకాడు మేజర్ న్యూస్ : వాకాడు పశు వైద్య శాఖ ఏడి డాక్టర్ రమణయ్యకు బుధవారం పదవి విరమణ సన్మానం జరిగింది. 32 సంవత్సరాల పాటు పాడి రైతులకు అమూల్యమైన సేవలు అందించారని వక్తలు కొనియాడారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణారావు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి, వాకాడు మండలం టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరు సుధాకర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,తూపిలి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, పశు వైద్యశాఖ అధికారులు, సన్మాన గ్రహీత బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు రమణయ్యను ఘనంగా సన్మానించారు.



## ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఏ చంద్రశేఖరన్ పదవీ విరమణ ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, మాట్లాడుతూ వైద్య విద్యలో ఆయన చేసిన కృషి, దానికి సంబంధించిన ఫలితాలు అన్నీ కూడా ఈ రోజు మనం అనుభవిస్తున్నామని, ఈ సందర్భంగా ఆయన అనుభవాలను రాబోవు తరాలకు మనం అందించాలని, దాదాపు 34 సంవత్సరాలు వైద్య విద్యకు ఎనలేని సేవ అందించి, ఎంతో కృషిచేసి, నేడు పదవి విరమణ పొందుతున్న డాక్టర్ చంద్రశేఖరన్ ని అభినందించారు. రుయా ఆస్పత్రి సూపెరిటేండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, అన్ని విభాగ అధిపతులు, వైద్య అధ్యాపకులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.





## పదవీ విరమణ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:
నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చెందిన పలువురు ఉద్యోగులు, అధికారులకు బుధవారం సాయంత్రం ఘనంగా సత్కారం జరిగింది. అసిస్టెంట్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న వెంకటరత్నం ను నగరపాలక సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన పారిశుద్ధ్య కార్మికులు నరసింహుడు, రాజ్యలక్ష్మి లను ఘనంగా సత్కరించారు. ఇంజనీరింగ్ పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులు, ఉద్యోగులు పదవి విరమణ చెందిన వారిని ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తరపున కార్యాలయ అధికారులు ఉద్యోగ విరమణ చెందిన వారిని సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇన్చార్జి మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, తెదేపా నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు సర్టిఫికెట్ల ప్రదానం..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నాబార్డ్ ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులను అగ్రి ఎంటర్ పెన్నేరుగా శిక్షణ ఇవ్వబడింది.ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులకు నాబార్డ్ స్పాన్సర్షిప్ తో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) రాజేంద్రనగర్ హైదరాబాద్ లో15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది.ఈ శిక్షణలో భాగంగా మాజీ సైనికులకు అగ్రి ఎంటర్ పెన్యూర్,గా తీర్చిదిద్దడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు సంబంధించిన మాజీ సైనికలు పులి శ్రీకాంత్,ఎస్ కిషోర్ కుమార్ పాల్గొని శిక్షణ పొందినారు..ఈ కార్య
కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగింది. వీరితోపాటు మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బాలసుబ్రమణ్యం.,డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సహజీ సంబాజీ,డాక్టర్ అరవింద,డాక్టర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, రామచంద్రా పురం కాలనీలో నూతన గృహప్రవేశ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. చెంచమరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీకి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు రమణ బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ లోని రామచంద్రాపురం కాలనీలో ఇంటిని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా రమణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను, ఆయన కుమారుడు నరేష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సర్పంచ్ లు సుధారాణి, నాగిరెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సలీం బాషా, కరీముల్లా, మహబూబ్ బాషా, అల్లాబక్షు, కోటా వెంకటరమణ, రవి కుమార్, కమలాకర్ రెడ్డి, ముజీబ్ బాషా, ఇజాజ్ బాషా, ఓబులేషు, తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రుల రాజధాని అమరావతి - తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరావతి రాజధాని పనులు పునర్నిర్మాణం సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి పత్రిక విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రుల ప్రజా రాజధాని రాజధాని అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో ఏప్రిల్ 2 తేదీ ప్రారంభించడం శుభ పరిణామం. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అమరావతి రాజధాని అన్ని విధాలా ఉపయోగకరం అన్నారు 2014 నుండి 19 వరకు నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో 29 వేల రైతు కుటుంబాలు 33 వేల ఎకరాలు సమీకరణ విధానం ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు త్యాగాలకి విలువనిస్తూ అమరావతి రాజధాని నిర్మాణాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. రాజధాని రైతులు శాంతియుతంగా 1500 రోజులు పైచిలుకు వివిధ మార్గాలలో నిరసన తెలిపి అమరావతి నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తే వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టారో వారి మీద ఏ విధంగా అక్రమ కేసులు పెట్టారు మనమంతా చూసామన్నారు. శ్రీకాళహస్తిలో మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఏ విధంగా ఇబ్బంది పెట్టాడో ప్రజలందరికీ తెలుసు అందువలన ఎన్నికలల్లో వారికి వారి పార్టీకి గోరిగట్టారని ప్రతి పక్ష స్థానం గల్లంతు చేశారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణాన్ని అక్కడ భవనాలను నాణ్యతని ఐఐటి నిపుణులు ద్వారా పరిశీలించి. కేంద్ర ప్రభుత్వం ఒప్పించి మెప్పించి 15 వేల కోట్లు ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుఉంది అన్నారు 49 వేల కోట్ల అభివృద్ధి పనులను అనుమతులు సాధించడం జరిగిందన్నారు. నిరంతరం ప్రజలు కోసం ప్రజలు కోసం అహర్నిశలు కష్టపడే మహానేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా వేలాది కోట్ల రూపాయలు కేంద్రం నుంచి



తీసుకొచ్చి కాపాడడం జరిగింది. ప్రత్యేక రైల్వే జోన్ తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సఖ్యత గుండి నిరంతరం నవ్యాంధ్ర అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నటువంటి ముందుచూపు కలిగినటువంటి మన కోసం మన బిడ్డలు భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడేటటువంటి ఒక దార్శి నికుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.
గతంలో విజన్ 20 20 తో ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ లాంటి నగరాన్ని నిర్మించినటువంటి ఆ యొక్క పలాలను తెలుగు ప్రజలకు అందించినటువంటి గొప్ప నాయకుడు అయినటువంటి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని రంగరించి విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో భాగంగా లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం ఒక నిబద్ధత కూడినటువంటి పరిపాలన అందించడం. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమపాళ్లలో ప్రజలకు అందించేటటువంటి గొప్ప నేత నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్. పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్య నిర్వాహకకార్యదర్శి అస్మత్. పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర చౌదరి. నియోజకవర్గం బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్. మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య ఎస్సీ సెల్ నాయకులు దారా పాండు. పార్టీ బీసీ నాయకులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** వీరశైవ లింగాయత్ జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతిని పెద్దపంజాణి మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరు గ్రామంలో వెలసిన బసవేశ్వర ఆలయంలో మండలంలో గల వీరశైవ లింగాయత్‌లు, జంగమ కుటుంబ సభ్యులందరూ బసవేశ్వర పూజా కార్యక్రమాలు అతి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవేశ్వరులు కుల మతాలకు అతీతంగా కార్యసేవే కైలాసం దేహమే దేవాలయమని భారతదేశంలో మొట్టమొదటిసారిగా అనుభవ మండపాన్ని ఏర్పాటు చేసిన ఘనత బసవేశ్వరునిదన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించచారని, బసవన్న ఒక గొప్ప సంఘసంస్కర్త అని బసవన్న గురించి గొప్పగా చెప్పారు.



మండలం వీరశైవ లింగాయత్ జంగమ సంఘం ప్రధాన కార్యదర్శి సోన్నెపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వినియోగం అభిషేక పూజలకు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈబసవేశ్వర స్వామి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా వీరశైవ లింగాయత్ జంగమ సంఘం మాజీ అధ్యక్షుడు చౌడేపల్లి శాధర్ నాగరాజ్ గౌడ్, పుంగనూరు ఎక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మనోహర్, పుంగనూరు వీరశైవ లింగాయత్ జంగమ సంఘం అధ్యక్షులు అరుసు నాగరాజు,పెద్దపంజాణి మండలం వీరశైవ లింగాయత్ జంగమ సంఘం అధ్యక్షులు మల్లేషయ్య, కోశాధికారి చంద్రశేఖర్ గౌడు,సంఘం నాయకులు వీరే గౌడ్, మంజునాథ్ సుకుమార్ , పరమేశ్వర్ ,రవిచంద్ర గౌడ్ ,జ్ఞానేశ్వర్, బసవరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టిసి డిపిటిఓ పదవి విరమణ సన్మాన సభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బుధవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయ సమావేశ మందిరం నందు ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) జి.నరసింహులు యొక్క పదవీ విరమణ సన్మాన సభ ఆర్టీసీ అధికారుల సమక్షంలో



ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏటీఎం డిఆర్. నాయుడు, పర్సనల్ ఆఫీసర్ ఆర్. షహజాద్,అకౌంట్స్ ఆఫీసర్ ఎం.చంద్రమణి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్,తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ,జిల్లాలోని అన్ని డిపోల మేనేజర్లు,వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, అన్ని విభాగాల సూపర్వైజర్లు విచ్చేసి డి పి టి ఓ నరసింహులు ను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1992లో ట్రైనీ ఆఫీసర్ గా ఆర్టీసీ నందు చేరి తదనంతరం డిపో మేనేజర్ గా,డివిజనల్ మేనేజర్ గా,వర్క్స్ మేనేజర్ గా,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ గా,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేసి ప్రస్తుతం జిల్లా ప్రజా రవాణా అధికారి హోదాలో పదవీ విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు.గత 33 ఏళ్లుగా ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని కొనియాడారు.ప్రతి ఒక్కరూ వృత్తి అలాగే వ్యక్తిగత జీవితం పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేసినప్పుడే ప్రతి అంశంలో విజయం సాధించగలరని వారు తెలిపారు.

## మే 12న గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మే 12వ తేదీ చిత్రా పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోవిందరాజ స్వామి పొన్నకాల్వ ఉత్సవం వైభవంగా జరుగనుంది. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి, చక్రత్తాళ్వార్ తదితర తొమ్మిది మంది దేవేరులు ఉదయం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి తనపల్లి రోడ్డులో గల పొన్నకాల్వ మండపానికి చేరుకుంటారు. అనంతరం అక్కడ ఉదయం 9 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. అనంతరం స్వామి, అమ్మవారు వాహన మండపానికి వేంచేస్తారు. అక్కడ సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు గోవిందరాజస్వామివారు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. గోవిందరాజస్వామివారు వచ్చే సమయంలో అమ్మవారి ఆలయంలో ఒక తలుపు మూసి ఉంచుతారు. బావగారైన గోవిందరాజస్వామివారు వచ్చారని పద్మావతి అమ్మవారు లోపలి నుండి ఆసక్తిగా తొంగి చూస్తారని, అందుకే ఆలయం ఒక తలుపు మూసి ఉంచుతారని పురాణాల ద్వారా తెలుస్తోంది. అక్కడినుండి గోవిందరాజ స్వామివారు ఊరేగింపుగా బయలుదేరి రాత్రి 8.30 గంటలకు తిరిగి గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగుస్తుంది.

## ఐటీఐలో ప్రవేశాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు విడుదల

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధి తుమ్మిసి లోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రవేశాల కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.నగేష్ తెలిపారు. పదవ తరగతి పాస్ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు వివిధ కోర్సులకు iti.ap.gov.in అనే వెబ్ సైట్ లో 28.04.2025 నుండి 24.05.2025 సాయంత్రం 5 గంటల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ దరఖాస్తు ఫారం మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు సర్టిఫికెట్ వెరిఫికేషన్ 26-05-2025 తారీకు సాయంత్రం 5గంటల లోపు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ దరఖాస్తు ఫారం మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లతో 02-06-2025 నుండి 10-06-2025 తేదీలలో మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఐటిఐ చిత్తూరు నందు కౌన్సిలింగ్ హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోదలిచిన వారు ఆన్లైన్ ద్వారా గాని మీసేవ కేంద్రాల్లో గాని నమోదు చేసుకోవచ్చన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిలో చంద్రగిరి నూర్ జంక్షన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. గాయపడ్డవారిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన



సంతోష్ కుమార్ (46) తన ద్విచక్ర వాహనంలో చంద్రగిరి వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ద్విచక్ర వాహనదారులకు ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకుని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సంతోష్ కుమార్ మృతి చెందాడు.మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన గృహప్రవేశానికి పాల్గొని ప్రారంభించిన మాజీ డిప్యూటీ సీఎం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలం 49 కొత్తపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా (జై చంద్ర రెడ్డి) నూతన గృహప్రవేశానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే నా బలమని ఎవరు అధైర్య పడకండి అని ప్రతి కార్యకర్తకు నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగనన్న, నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబు, యూత్ నాయకుడు శ్యామ్, ఎంపీటీసీ కోటిరెడ్డి బాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, యువ నాయకులు యుగంధర్ రెడ్డి, సుధా,సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, నాయకులు బాబు ,అమృత రాజ్, శేషాద్రి, మణి, అమాసయ్య, భూపతి రెడ్డి, ముత్తు, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## డబ్బు కాజేసేందుకే సిరివెళ్ల శాంతమ్మ హత్య... ఐదుమంది అరెస్ట్

**13 లక్షల విలువగల 129 గ్రాముల బంగారం. వెండినగలు, రూ.35వేల నగదు స్వాధీనం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 11న జీవకోన , రాఘవేంద్ర నగర్ జరిగిన అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే .సిరివెళ్ల శాంతమ్మ(64)ది హత్యే అని తేల్చేసిన అలిపిరి పోలీసులు. బిజిలి జగదీష్, ఉయ్యాల హర్షిత, బండి పవన్ కుమార్, జమ్మలమడుగు శశిరేఖ, గూడూరు మురళిలు నిందితులుగా గుర్తించారు. ఏ1, ఏ2లు 2వ అంతస్తులో అద్దెకు నివసిస్తున్న కుటుంబం. 4వఅంతస్తులో నివాసముంటున్న బిల్డింగ్ యజమాని శాంతమ్మతో చనువుగా ఉంటూ హత్య చేసేందుకు ప్రణాళిక. పథకం ప్రకారమే హత్య చేసి ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఇంటిలో ఉన్న బంగారు నగలు డబ్బు కాజేసి పరార్.బిజిలి జగదీష్ పై కిడ్నాప్, హత్యా నేరాల కేసులు ఉన్నాయి. ఉయ్యాల హర్షిత తండ్రిపై 17 ఎర్రచందనం కేసులు. నిందితులను తిమ్మినాయుడుపాలెం బస్ స్టాప్ వద్ద అరెస్టు చేశామని. అరెస్టు చేసి వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించిన తిరుపతి డిఎస్పి భక్తవత్సలం.



## ఏనుగుల నుంచి పంట, ప్రాణ నష్టాన్ని అరికట్టండి

**అటవీ సంరక్షణాధికారి అజయ్ కుమార్ నాయక్ కు వినతిపత్రం సమర్పించిన చంద్రగిరి జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో, ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఏనుగుల దాడులు నుంచి పంట, ప్రాణ నష్టాన్ని అరికట్టాలని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి అజయ్ కుమార్ నాయక్ వినతిపత్రం సమర్పించారు. బుధవారం విజయవాడ లోని అజయ్ కుమార్ నాయక్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటీవల కాలంలో ఏనుగుల దాడులు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ సమస్య వల్ల రైతుల ప్రాణాలకు, పంటలకు, ఆస్తులకు భారీ నష్టం జరుగుతోంది.



ఏనుగులు రోజుకు అనేకసార్లు గ్రామాల్లోకి ప్రవేశించి, పంటలు, ఇళ్లు, నిల్వ ధాన్యాన్ని నాశనం చేస్తున్నాయి. కొందరు రైతులు తమ పొలాల్లో రాత్రులు కాపలా కాస్తున్నారు, కానీ ఏనుగుల దాడులను నుంచి తమను తాము రక్షించు కోలేకపోతున్నారు. ఇటీవల చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టేచర్ల పంచాయతీ, దాసరిగూడెంలో రైతు సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 ఏళ్లలో 42 మంది గజదాడులకు బలైపోయారు. వీరిలో కొద్దిమంది మినహా ఆరుగాలం కష్టించి సాగుచేసిన పంటలను రక్షించుకునే క్రమంలో ప్రాణాలు పోగొట్టుకున్న రైతులే వున్నారు.

**ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి వినతి**

ఎలక్ట్రిక్ ఫెన్సింగ్, మరియు సోలార్ ఫెన్సింగ్ వేయడం, అటవీ సమీప ప్రాంతాల్లో కందకాలు తవ్వడం ద్వారా ఏనుగులను అడవి వైపుకు తరలించవచ్చు. వన్యప్రాణి శాఖ సిబ్బంది సంఖ్యను పెంచడం, తద్వారా ఏనుగుల కదలికలపై నిఘా ఉంచవచ్చు. తక్షణ నష్టపరిహారం, ఏనుగుల దాడుల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. దీర్ఘకాలిక పరిష్కారం కోసం, అడవులు మరియు వ్యవసాయ భూముల మధ్య, "బఫర్ జోన్లు" ఏర్పాటు చేయడం. కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్‌లు, రెవెన్యూ, హార్టీకల్చర్, అగ్రికల్చర్, పోలీస్, ఫారెస్ట్ అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రామ్‌లు నిర్వహించడం, తద్వారా ఏనుగులతో ఎలా వ్యవహరించాలో రైతులు తెలుసుకోవచ్చు. అటవీ ప్రాంతంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లోకి రాకుండా అరికట్టవచ్చు.

**సానుకూల స్పందన:-** పై సమస్యలపై ప్రభుత్వ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి అజయ్‌కుమార్ నాయక్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచనలు చేశారని అభినందించారు. త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానన్నారు. మే 5 వ తేదీన జరగబోయే సమావేశంలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సమస్యలపై చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని దేవర మనోహర్ అన్నారు.